తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
సోమవారం
12 జనవరి 2026
పేజీలు : 8



## మోడల్ స్కూల్‌కు మహర్దశ..
# ఆదిలోనే హంస పాదం?

- ఆగిపోయిన మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు.. మళ్లీ మొదలు ఎప్పుడు?
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిహామీ నెరవేయకుండా అడ్డుపడుతున్న నాయకులు ఎవరు?
- క్రీడా ప్రాంగణం చదును చేయడంతో పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీ గోడ మునిగిపోయింది..
- ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి వేళ లో భయాందోళన మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ విద్యార్థులు




**మర్రిగూడ, జనవరి 9 (జనంసాక్షి)** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలన్న లక్ష్యంతో తాను సొంతంగా స్థాపించిన సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో భాగంగానే మర్రిగూడ మండలంలోని కస్తూరిబా, మోడల్ స్కూల్ లో పర్యటించి విద్యార్థుల సమస్యలు చూచి చలించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కస్తూరిబా, మోడల్ స్కూల్ లలో అభివృద్ధి కమిటీలను నియమించి పాఠశాలలో కావాల్సిన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యం లో కస్తూరిబా బాలికల పాఠశాలలో 1 కోటి 50 లక్షల సొంత నిధులతో నిర్మించిన మెరుగైన మౌలిక సదుపాయాలను 9 నూతన తరగతి గదులు, 36 బాత్రూంలు, రెండు ఎకరాల ప్లే గ్రౌండ్ కంచె కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. మర్రిగూడ మోడల్ స్కూల్ లో కూడా అభివృద్ధి కమిటీని నియమించి పాఠశాలలో కావాల్సిన మౌలిక వసతులతో పాటు వంట గది, డైనింగ్ హాల్, క్రీడా ప్రాంగణం, కృష్ణ నీటి సౌకర్యం, కోతుల బెడద నివారించేందుకు చుట్టు సోలార్ ఫినిషింగ్, బాత్రూమ్స్, మోడల్ హాస్టల్లో బెడ్లు, బాత్రూమ్స్, గ్లిజర్ మౌలిక సదుపాయాలు నిర్మించాలని కమిటీని ఆదేశించారు. ఒక ఒక నాలుగు ఎకరాల భూమిని చదును చేశారు. కానీ అభివృద్ధి పనులు మాత్రం నిలిచిపోయాయి. మోడల్ స్కూల్ కు ఎమ్మెల్యే హామీతో కస్తూరిబా పాఠశాలలో జరిగిన అభివృద్ధి మాదిరిగానే కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని ఆశించిన విద్యార్థులకు మాత్రం నిరాశ మిగిలింది. క్రీడా ప్రాంగణం కోసం చదివి చేసిన భూమితో పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీ గోడ మునిగిపోవడంతో మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులు రాత్రి వేళలో భయాందోళనకు గురవుతున్నారు. మోడల్ స్కూల్ కు కనీసం కృష్ణా జలాల సరఫరా కూడా లేకపోవడం మరింత ఆందోళన కలిగించే విషయం???



## యరగండ్లపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -3 ప్రారంభం..

- ఆరు టీంలతో జనవరి 11 నుండి16 వరకు నిర్వహణ
- క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన యరగండ్లపల్లిలో గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్



**మర్రిగూడ, జనవరి 11 (జనంసాక్షి)** మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలోని, ముత్యాలమ్మ గుడి పక్కన గల క్రికెట్ మైదానంలో, సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 ను ఆదివారం గ్రామసర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ, ఆరు టీంలతో జనవరి 11 నుండి 16 వరకు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు, మొదటి బహుమతిగా 25000 రూపాయలు, ద్వితీయ బహుమతి 15000 రూపాయలు, తృతీయ బహుమతిగా 10,000 రూపాయల బహుమతులతో, పాటు టోర్నీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేకమైనటువంటి బహుమతులను ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్గనైజర్లు గా గ్రామ యువత వార్డ్ నెంబర్లు, బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

## పచ్చని పైరును దున్ని నాశనం చేశారని రైతుల ఆందోళన



**కోదాడ, జనవరి 11(జనంసాక్షి):** వారసత్వంగా వచ్చిన తమ పొలంలో సాగు చేసిన పచ్చని పైరును దున్ని నాశనం చేశారని శ్రీరంగపురానికి చెందిన రైతులు మల్లు బిక్షా రెడ్డి, వెంకటరెడ్డిలు కుటుంబ సభ్యులతో కలిసి పురుగుమందు డబ్బాలతో పొలం వద్ద ఆందోళనకు దిగారు. వారసత్వం గా వచ్చిన తమ భూమి ని మల్లు వీరారెడ్డి కుమారులు మల్లు వెంకటరెడ్డి, సైదిరెడ్డి, ఏసి రెడ్డిలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా ఈ వివాదం జరుగుతుందని ఇదే విషయాన్ని కోదాడ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటీవల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వే చేసి ఆ 30 కుంటల భూమి తమది అని రిపోర్టు కూడా ఇచ్చారన్నారు. ప్రలోభాలకు లొంగి ఎమ్మార్వో ఆర్ఐ రాసిన రిపోర్టును మార్చి ఈ భూమి తమకు చెందకుండా నివేదికల రూపొందించారని కన్నీరు మున్నిరయ్యారు. ఈ విషయం కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇటీవల కాలంలో తమ పైదాడులు కూడా జరగడంతో పోలీసులకు మరణ వాంగ్మూలం తో కూడా ఆశ్రయించామని అయినప్పటికీ పోలీసు అధికారులు సైతం తమకు న్యాయం చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తమపై దాడి చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై అధికారులు నాయకుల ఒత్తిడితో ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు. భూ రికార్డుల ప్రకారం గతంలో వారి వాటాకు వచ్చిన భూమి ఎన్ఎస్పీ కాల్వ కింద పోయిందని వీరు అదే పోయిన భూమిని అధికారులకు ముడుపులు అప్పగించి రికార్డు లోకి ఎక్కించుకుని తమ భూమి పైకి దౌర్జన్యంగా వస్తున్నారని కలెక్టర్ జోక్యం చూసుకొని విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి కోదాడ ఎమ్మార్వో కార్యాలయం ముందు పురుగుమందు దాగి ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప మరో దారి లేదని వాపోయారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ

**రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు రామన్నపేట సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ పట్టణ కేంద్రంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వంద సంవత్సరాల కాలంలో అనేక సమస్యలు వచ్చినా ప్రజల పక్షాన నిలబడి వారి ఇబ్బందులను,ఒడిదుడుకులను పరిష్కరించడం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. ఆనాడు భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి భూమి లేని నిరుపేదలకు భూములను పంచిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. ఎందరో అమరవీరుల త్యాగఫలం ఈ శతజయంతి ముగింపు ఉత్సవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామచంద్రం,సిపిఐ పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి,సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య,ఊట్కూరి భగవంత,గంగాపురం వెంకటయ్య,గంగాపురం యాదయ్య,వీరమల్ల ముత్తయ్య,సంగిశెట్టి పాండు,ఊట్కూరి కృష్ణ,ఎర్ర బిక్షపతి, ఏనూతుల రమేష్,వీసం గాలయ్య, సిహెచ్ మల్లయ్య,రచ్చ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.




# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక నూతన కమిటీ ఎన్నిక..

## అధ్యక్షుడిగా నెల్లూరి శ్రీనివాసులు



**చండూరు జనవరి 11 (జనంసాక్షి)** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం (బ్రహ్మంగారి గుడి) నూతన పాలకమండలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా నెల్లూరి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ వివరాలను వెల్లడించారు. కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి: గౌరవ అధ్యక్షులు: ముంజంపల్లి వీరబ్రహ్మం, కోస్నాల్ మురళి అధ్యక్షుడు: నెల్లూరి శ్రీనివాసులుఉపాధ్యక్షులు: రామగిరి సత్యం, సంకేజు సోమబ్రహ్మంకార్యదర్శి: సంకేజు భాస్కర్, దాసోజు వీరబ్రహ్మం, అంగోజు కిరణ్ (కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ)కోశాధికారులు: వల్లగింజల వీరబ్రహ్మం, దాసోజు శ్రీను

సాంస్కృతిక శాఖ: ముంజంపల్లి రాము, దాసోజు వెంకన్న, పోలేజు వీరప్ప

**కార్యవర్గ సభ్యులు:**

తూర్పు క్రాంతి, కటకం నిర్మల్, సంకేజు మధు, సంకేజు శేఖర్, ముంజంపల్లి కృష్ణమాచారి, ముంజంపల్లి వినోద్, పోలేజు బ్రహ్మం, సంకేజు శ్రీను, ముంజంపల్లి మహేష్, నెల్లూరి శ్రీకాంత్, పోలేజు శ్రీకాంత్, నెల్లూరి రవి. చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి (కాకడవి సహిత) దేవస్థానంలో విశ్వబ్రాహ్మణ కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం (11.01.2026) అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆలయ నిర్మాణ పనులు, విగ్రహ ప్రతిష్ఠాపనపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో 27.07.2025న నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గుడి నిర్మాణానికి సంబంధించి '9' ప్రధాన అంశాలను పూర్తి చేసి, 01.03.2026 నాటికి విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలని నిర్ణయించారు. అయితే, గడువు సమీపిస్తున్నా ఆ '9' అంశాల్లో ఏ ఒక్క పని కూడా పూర్తి కాకపోవడంపై కుల సంఘం సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత కమిటీ నిర్లక్ష్యం వల్లే పనులు జరగలేదని సభ్యులు ఆరోపించారు.

ఈ నేపథ్యంలో, ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు పాత కమిటీ స్థానంలో ఏకగ్రీవంగా నూతన 'యువ కమిటీ'ని ఎన్నుకున్నారు. పాత కమిటీ వారు ఫిబ్రవరి 20, 2026 లోపు గుడి నిర్మాణ ఆదాయ, ఖర్చుల వివరాలను కుల సంఘం ముందు ఉంచాలని ఆదేశించారు. నూతన కమిటీ పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తీర్మానించారు.

**నూతన కార్యవర్గం ఇదే:**

ఈ సమావేశంలో నూతన యువ కమిటీని ఈ క్రింది విధంగా ఎన్నుకున్నారు:అధ్యక్షులు: ఇటుకం అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు: దానోజు ఉపేందర్, కటుకం సంతోష్, ప్రధాన కార్యదర్శి: సంకోజు శరత్‌కోశాధికారి: పర్వతం నాగరాజుగౌరవ అధ్యక్షులు: నెల్లుట్ల గోపీకృష్ణక్యాషియర్: పర్వతం వినయ్ సలహాదారు: గుంటోజు సంకోజు ముఖ్య సలహాదారులు: ముంజంపల్లి హరి, ముంజంపల్లి రమేష్, ముంజంపల్లి వెంకటేష్.

**కమిటీ సభ్యులు:**

సంకోజు మణికంఠ, సంకోజు అభినయ్ (అభిషేక్), సంకోజు అజయ్, పర్వతం విజయ్, పర్వతం చారి, కస్తాల చరణ్, నెల్లుట్ల అభినయ్, పోలోజు రాము, పసనోజు సిద్ధ, ముంజంపల్లి సాయినాథ్, ముంజంపల్లి చరణ్, సంకోజు శివశంకర్, సంకోజు సాయి, సిద్ధి సుజిత్, సిద్ధి నాగరాజు, రాయగిరి కార్తీక్, సిద్ధి సుధీర్, కిల్లెజు రాజు, కిల్లెజు ప్రసాద్, ముంజంపల్లి నాగరాజు, ముంజంపల్లి మహేష్, నెల్లూరి శ్రీకాంత్, పోలోజు శ్రీకాంత్, నెల్లూరి రవి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నెల్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. కమిటీ సభ్యులందరి సహకారంతో దేవస్థానాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల బాంధవులు, భక్తులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

**నూతనకల్ జనవరి 11( జనంసాక్షి)** లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేశారు. నూతనకల్ క్లబ్ అధ్యక్షులు బందు కృష్ణయ్య అధ్యక్షతన పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఏం జె ఎఫ్ పెండెం చంద్రశేఖర్ తన మనవరాలు పుట్టినరోజు సందర్భంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, పెద్దనేమిల సర్పంచ్ సురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి సూర్యాపేట క్లబ్ ప్రెసిడెంట్ మిరియాల సుధాకర్ డిసి యామ రామమూర్తి, రీజియన్ కార్యదర్శి ఫణికుమార్ క్లబ్ సభ్యులు నాగం సుధీర్ రెడ్డి బయ్య రవీందర్ సాధు రామకృష్ణారెడ్డి ఎస్ కె నాగుల్ మీరా, వెంకటరెడ్డి, దీకొండ వీరన్న యాకూబ్ అలీ, ఇమామలి బాషనపల్లి మల్లయ్య సురకంటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## నేడు సంక్రాంతి సందర్భంగా

# ముగ్గులు వంటల పోటీలు

**సూర్యాపేట (జనంసాక్షి):** సుధాకర్ విజన్ క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు శ్రీరామలింగేశ్వర దేవాలయం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, వంటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐపిఈ సింగరికొండ రవీందర్ తెలిపారు. ముగ్గులు, వంటల పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముగ్గుల పోటీల విజేతలకు శ్రేష్ట హాస్పిటల్ వారి సహకారంతో బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. వంటల పోటీలలో విజేతలకు బహుమతులను గండూరి షాపింగ్ మాల్ యజమాని గండూరి కృపాకర్ సహకారంతో అందజేయనున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శివసాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారి ఆధ్వర్యంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిసిలు పబ్బతి వేణుమాధవ్, బిక్కుమళ్ల కృష్ణ, వెంపటి శబరినాథ్, గో సేవ జిల్లా ఇంఛార్జ్ కలకోట లక్ష్మయ్య, ఆర్ఎస్ కలకోట అనిత, ఆర్సి నాగరాజు, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని 33వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ముందస్తుగా ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలలో వందమంది కాలనీవాసులు పాల్గొన్నారని, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఉచితంగా రంగులు అందజేసినట్లు తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలిసేలా వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఉత్సవాలు, హోలీ, భోగి, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆశీస్సులతో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయనున్న తమను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

# ఎమ్మెల్యే పరామర్శ



**నూతనకల్ జనవరి 11 ( జనంసాక్షి)** మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య తో చనిపోయిన వీరబోయిన అనసూర్య కుటుంబాన్ని ఎమ్మెల్యే మందుల సామెలు ఆదివారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు ఆమె కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెన్నారెడ్డి వివేక్ రెడ్డి, మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, సురుగు రామచంద్రు గౌడ్, గుగులోతు రవి, పచ్చిపాల సుమతి, బొల్క సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత దోస్తుల.. కొత్త పలకరింపు



- ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 'నయాబజార్' మిత్రుల సందడి..
- 1972 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం.. గురువులకు గురువందనం..

**ఖమ్మం రూరల్, జనవరి 11(జనంసాక్షి):** అవి అర దశాబ్దం కిందటి అల్లరి జ్ఞాపకాలు.. అక్షరాలు నేర్పిన నయాబజార్ బడి ముచ్చట్లు.. కాలం పరుగులో తలలు పండినా.. మనసులు మాత్రం మళ్లీ ఆ నాటి బాల్యంలోకి వెళ్లాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డులో గల రాంలీల ఫంక్షన్ హాల్ ఆదివారం అరుదైన స్నేహ బంధానికి వేదికైంది. నయాబజార్ హైస్కూల్ 1972 ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులంతా 'ఆత్మీయ సమ్మేళనం' పేరుతో ఒక్కటయ్యారు.

**- గురు భక్తి..**

బానోత్ రామ్మూర్తి, కేసోజు వీరాచారి సమక్షంలో జరిగిన ఈ వేడుకలో 30 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి (మొత్తం 150 మంది) పాల్గొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ముగ్గురు విశ్రాంత ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆహ్వానించి, ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు.

**- కోలాటాల కోలాహలం..**

వయసును మర్చిపోయి మిత్రులంతా కలిసి చేసిన కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఆటపాటలతో సందడిగా గడిచింది. ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పాత రోజులను నెమరువేసుకున్నారు.

## సిపిఐ నేత చుండూరి ముత్తయ్య మృతి

- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- పలు పార్టీల నేతలు, శ్రేయోభిలాషులు.
- కన్నీటి పర్యంతమైన సిపిఐ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు



**ఖమ్మం రూరల్, జనవరి 11 (జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు చుండూరి ముత్తయ్య( 75) గుండెపోటుతో ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కడదాకా కమ్యూనిస్టుగా కొనసాగిన ఆయన జీవితం ఆదర్శనీ యమన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని వ్యక్తపరిచారు. కాగా చుండూరి ముత్తయ్య మరణ వార్త తెలుసుకొని సిపిఐ కార్యకర్తలు, కన్నీటి పర్యంతమయ్యారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకుడు లింగా వెంకటనారాయణ( మేనల్లుడు), జిల్లా కాంగ్రెస్ నాయకుడు మద్ది మల్లారెడ్డి ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య, తుమ్మల శ్రీను, కుమారుడు-కోడలు చుండూరి కృష్ణ, సృజన (సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీలకు రగ్గులు, టార్పాలిన్ దుస్తులు పంపిణీ

- రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ద్వారా పంపిణీ

**భద్రాచలం జనవరి 11 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం మండలం మారుమూల ఆదివాసి గ్రామాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో రగ్గులు, టార్పిలిన్ దుస్తులు ఆదివారం పంపిణీ చేశారు. మారుమూల గిరిజన ప్రాంత సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ద్వారా రగ్గులు, టార్పాలిన్, దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ చర్ల మండలంలోని మారుమూల గిరిజన గ్రామలైన చెన్నాపురం, యర్రం పాడు, గోరుకొండ, రాళ్లగడ్డ గ్రామాలలో 250 కుటుంబాలకు 5 లక్షల రూపాయల విలువైన రగ్గులు, టార్పాలిన్ దుస్తులు, మొదలైన దుస్తులను పంపిణీ చేసినట్టు జిల్లా కోఆర్డినేటర్ డా. ఎస్ ఎల్ కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్, ఏ ఎస్ పి విక్రమ్ కుమార్ సింగ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీరాములు, అభయ ఫౌండేషన్ వారు సమాకూర్చగా వారికి డా. ఎస్ ఎల్ కాంతారావు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వై సూర్య నారాయణ, జి. రాజ రెడ్డి, డా. వేముల కామేశ్వరరావు, చర్ల సీఐ రాజవర్మ, ఎస్ ఐ నర్సిరెడ్డి, సర్పంచ్ మడకం నంద, ముసికి సోమయ్య, ఎట్టి చిన్ని, ముసికి రాజయ్య, వి. వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, మారుతీ నర్సింగ్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వేదాంత భజన మందిరంలో ఘనంగా కూడారై ఉత్సవం

**సూర్యాపేట (జనంసాక్షి):**

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం కూడారై ఉత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, శృతి దంపతులు భక్తులకు పాయసాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, మందిర ప్రధానార్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా చల్లా లక్ష్మీకాంత్,శృతి దంపతులు భక్తులకు ఉచితంగా కుడారైపాయసాన్ని అందచేయడం అభినందనీయమన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందిర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్,మందిర సహాయ అర్చకులు ధరూరీ రాఘవచార్యులు,సోమా సుమన్, భక్తులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంలో ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

**బూర్గంపహాడ్ జనవరి 11 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పి వెంకట గీత జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు..ఐదవ తరగతిలో 40 సీట్లకు గాను 30 మైనారిటీలకు, 5 బీసీ లకు, 2 ఎస్సీ లకు, 2 ఎస్టీ లకు, 1 ఓసీ సీట్లు కలవని, ప్రవేశాల కోసం విద్యార్థులు నేరుగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం 9553745430 (ప్రిన్సిపాల్), 7995057880(పాఠశాల) ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దేశం బాగుండాలంటే మోదీని గద్దె దించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు



**ఖమ్మం రూరల్, జనవరి 11(జనంసాక్షి) :** దేశం శాస్త్ర,సాంకేతిక,వ్యవసాయ రంగాలలో అభివృద్ధి చెందాలన్నా,ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్న మోదీని గద్దె దించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.అఖిల భారత రైతు సంఘం,అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత కార్మిక సంఘాలా ఆధ్వర్యంలో కార్మికులను,కర్షకులను,ప్రజలను చైతన్యవంతం చేయాలనే లక్ష్యంతో మూడు ప్రజా సంఘాల ఆధ్వర్యం లో మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం జీపు జాతను సుదర్శన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతను ఉద్దేశించి సుదర్శన్ రావు మాట్లాడుతూ...మోడీ అధికారం చేపట్టిన 11 ఏళ్లలో కార్మిక,కర్షక రంగాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తున్నాడని విమర్శించారు.పారిశ్రామిక వేత్తలకు 16 లక్షల కోట్ల రూపాయలు రాయితీలిచ్చి,పేదలపై పన్నుల రూపంలో భారీగా నగదు వసూలు చేసి పేదలను,నిరుపేదలుగా చేసేందుకు తీవ్ర కృషి చేశా డన్నారు.మధ్యతరగతి,పేద ప్రజలు గ్రామాల్లో వ్యవసాయ పనులు లేని కాలంలో ఉపాధి హామీ పథకానికి వెళుతుంటే అసూయ చెందిన మోదీ ప్రభుత్వం పేదల పొట్టలు కొట్టేందుకు ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ఇప్పుడు జీ రామ్ జీ పేరుతో ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. పార్టీల కతీతంగా కార్మికులు,కర్షకులు, మహిళలు,యువకులు ఏకమై మతోన్మాద బిజెపికి తగురీతిలో బుద్ది చెప్పాలన్నారు. ప్రజల మధ్యన చిచ్చు పెడుతూ ప్రజలను కుల,మత,ప్రాంత ప్రాతిపదికన విభజిస్తున్న బీజేపీని రాబోయే రోజుల్లో తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్,వ్యకాస జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ,పొన్నం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్యాణం వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణు,ఆయా సంఘాల నాయకులు బండి రమేష్,యర్రా శ్రీనివాసరావు,నంద్ర ప్రసాద్,పిన్నింటి రమ్య, షేక్ బషీరుద్దీన్, వడ్లమూడి నాగేశ్వరరావు, వేగినాటి విజయకుమార్,అరేంపుల రమాదేవి,కొమ్ము శ్రీను,అంగిరేకుల నరసయ్య,పెరుమళ్ళపల్లి మోహన్ రావు,నేర్పుల వెంకటేష్,కొత్తపల్లి వెంకన్న,వీరన్న,వర కుమార్,వెంకటయ్య, ప్రసాద్,చిన్న బాబు, ముత్తయ్య, ప్రతాపనేని వెంకటేశ్వరరావు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# యువత చెడు వ్యసనాలు వదిలి క్రీడల వైపుకు మళ్ళాలి

## సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్



**ఖమ్మం, (జనంసాక్షి):** ప్రస్తుత సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై చెడు నడతలను అలవర్చుకుంటున్నారని, అలాంటి యువత చెడు వ్యసనాలను వదిలి క్రీడల వైపు ఆలోచించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రంమ్ పిలుపునిచ్చారు. స్థానిక ఏడో డివిజన్ ఖానాపురం, టేకులపల్లి లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ల లో క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి సందేశం ఇచ్చారు. సమాజంలో బాధ్యత కలిగినటువంటి నటీనటులు వారి సినిమాల ద్వారా, సీరియల్స్ ద్వారా విశ్రంఖులత్వాన్ని విస్తృతంగా ప్రజల్లోకి ఎక్కిస్తూ యువతను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. వాటికి తోడుగా ప్రభుత్వాలు కూడా విష సంస్కృతులను పెంచి పోషించే విధంగా వ్యవహరిస్తున్నాయని, డ్రగ్స్ గాని, మత్తు పానీయాలు గాని అరికట్టకుండా వాటి ద్వారా హింసను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. నిరుద్యోగ యువత ఆలోచనలను పక్కదారి పట్టించడానికి, యువశక్తిని నిర్వీర్యం చేయడం ద్వారా వారిని రాజకీయాలు ఆలోచించకుండా, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించకుండా ప్రభుత్వాలు తమ పబ్బం కడుక్కుంటున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి యువతను, విద్యార్థులను క్రీడారంగం వైపు వారినే ఆకర్షించేందుకు, వారిని ప్రోత్సహించి, శిక్షణ ఇప్పించి క్రీడా ప్రాంగ ణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. సిపిఎం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతరావు మాట్లాడుతూ టేకులపల్లి లో ఉన్న క్రీడా ప్రాంగణాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లు అపారమైనటువంటి వనరులు ఉన్నప్పటికీ ఉపయోగించుకోవడంలో, వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. క్రీడాకారులు ఈ క్రీడా పోటీలను స్ఫూర్తిగా తీసుకొని కలిసిమెలిసి ఐక్యమత్యంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గాలి వెంకటాద్రి, చిలకల వెంకటేశ్వర్లు, పోతురాజు వెంకటి, బుద్ధి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం..



**నాంపల్లి (జనంసాక్షి):** నాంపల్లి మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో స్థానిక మాజీ సర్పంచ్ బాషిపాక రాములు ఆధ్వర్యంలో రెమిడి రూమ్ ఫౌండేషన్ డాక్టర్ రియా రావు సహకారంతో ఉమ్మడి గ్రామపంచాయతీ తిమ్మాపురం, పగిడిపల్లి, గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని 40 మంది రక్తదానం చేశారు .ఈ సందర్భంగా భాషిపాక రాములు మాట్లాడుతూ గ్రామంలోని యువకులు స్వచ్ఛందంగా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని ఇవ్వడం అభినందించదగ్గ విషయమని అన్నారు. నిర్వాహకులు మారుమూల ప్రాంతమైన మా గ్రామంలోని గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఇవ్వడం మా గ్రామస్తులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ స్వచ్ఛంద సంస్థ వారు అనేక గ్రామాలు ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు రియా రావు, సైకాలజిస్ట్ డాక్టర్ గీత, అభిరామ్ మనీషా జయ శ్రీ, గ్రామస్తులు మాద లచ్చయ్య, అందుగుల వెంకటయ్య, కలకొండ లక్ష్మయ్య, బుడియపాక ధనమ్మ వాడపల్లి లావణ్య ,మద్ది నాగేష్ ,ఎడమ యాదయ్య మల్లేష్, శోభన్ బాబు , బుడియపాక గోవర్ధన్, కొత్తగొల్ల కొండల్,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




## న్యూ ఎరా వివాన్ థా స్కూల్ లో సంక్రాంతి సంబురాలు

# అంబరాన్ని అంటాయి

**ఖమ్మం, జనవరి 11(జనంసాక్షి)** న్యూ ఎరా వివాన్ థా స్కూల్ శ్రీనివాసనగర్ లో సంక్రాంతి సంబురాలు అంబరని అంటాయి.భోగి మంటలతో, పాల పొంగలి తో, హరిదాసు పాటలతో,వివిధ తరగతి పిల్లలు తమదైనా శైలిలో నృత్యాలు ప్రదర్శనలతో అలరించారు. మరియు స్కూల్ ఆవరణలో మొత్తం సంక్రాంతి శోభా నిండుగా తీసుకొచ్చారు.ఇందులో భాగం గా చీఫ్ గెస్ట్ గా న్యూ ఎరా గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ డా. పి. భూమేశ్వర్రావు , ఎడ్యుకేషనల్ క్వాలిటీ మేనేజర్ గోపాల కృష్ణ గారు, ఎడ్యుకేషనల్ క్వార్డినేటర్ సింధు , ప్రిన్సిపాల్ కే. మురళి కృష్ణ గారు, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్. హారిక మరియు ఉపాధ్యాయులు పాలుగోనారు. ఇందులో భాగం గా చీఫ్ గెస్ట్ ఐన డా. పి. భూమేశ్వరావు మాట్లాడుతూ పిల్లలో చదువు ఒక్కటే కాకుండా మానసిక వికాసం పెంచడం కూడా చాలా అవసరం అని, తాము పిల్లలకి చదువు నేర్పించడం లో ఎంత శ్రద్ధ తీసుకుంటామో అలానే పిల్లల మానసిక వికాసం కోసం అంతే శ్రద్ధ చూపుతాం,అలానే మానసిక వికాసం కోసం ఇలాంటి ప్రోగ్రామ్స్ తప్పనిసరి అని కొనిఆడటం జరిగింది.ఇలాంటి సంక్రాంతి పండుగను నిర్వహించినటువంటి ప్రిన్సిపాల్ పి.మురళి కృష్ణ , వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.హారిక ఉపాధ్యాయులని అభినందించడం జరిగింది.




## సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో

# అంగరంగ వైభవంగా కుడార్రై ఉత్సవం



**కల్లూరు జనవరి 11 ( జనంసాక్షి)** కల్లూరు పట్టణంలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఆది వారం కూడారై ఉత్సవాన్ని వందలాదిమంది భక్తుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సౌమిత్రి రామాచార్యులు, చక్రవర్తుల రామానుజాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, ఆరాధన గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తిరుప్పావై, తిరుపళ్లేచ్చి ద్రవిడ ప్రబంధాలను నివేదన సమయంలో పటించారు. గోదాదేవి అమ్మవారు శ్రీరంగనాధునితో తన వివాహం జరిగితే 108 గంగాళాలతో పాయసాన్నం(అక్కారడిశలు) నివేదన చేస్తానని సుందర బాహు స్వామికి మొక్కుకుంటారు. ఈ క్రమంలో ప్రతి ఏటా ధనుర్మాసం 27వ రోజున కూడారై ఉత్సవాన్ని నిర్వహించడం అనాధిగా వస్తున్న సంప్రదాయం అని భక్తులకు వివరించారు. తదుపరి 108 గంగాళాలతో స్వామి అమ్మవార్లకు పాయసాన్నం నివేదన చేశారు ఈ ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు గంగాల పాత్రలో స్వామి వారి ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం గోదాదేవి అమ్మవారిని ఆలయ మాడ వీధులలో వందలాదిమంది భక్తుల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు చక్రవర్తుల రామానుజాచార్యులు సహాయ అర్చకులు రఘునాథచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగా,,మహిళా భక్తులు నానెంకాయల కస్తూరి, పుచ్చల ఉమాదేవి ముప్పిడి రజిని కాట్రస్వరూపారాణి, వెన్నం సరిత, దోసపాటి సంధ్యారాణి,పుర ప్రముఖులు గురివిందల అప్పలనాయుడు, దోసపాటి భాస్కర రావు, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ మాజీ చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు,దోసపాటి శ్రీనివాసరావు, తుమ్మలపూడి పెద్ద పుల్లారావు, స్వర్ణ వెంకటనారాయణ, చారు గుండ్ల మురళీకృష్ణ, చల్లా శ్రీరాములు, దోసపాటి కృష్ణార్జునరావ్, గుర్రం పూర్ణచందర్రావు, సిద్ధం శెట్టి మధు, గౌరవరపు కిషోర్, మోటమర్రి కృష్ణారావు, మొ ట మరి ప్రభాకర్ రావు , సిలివేరు కృష్ణారావు, బొల్లం రామారావు, ఇమ్మడి చిన్న వీరభద్రరావు, చారు గుండ్ల సందీప్, వేముల ధనుంజయ్, పెద్ద బోయిన శ్రీనివాసరావు, మిట్టపల్లి రాఘవరావు, రాయల మురళి, రాయలసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధితో పేద ప్రజలకు ఆర్థిక బరోసా

## భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కనుకుంట్ల బాబు రావు

**భువనగిరి, జనవరి 11(జనం సాక్షి)**
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బోల్లేపల్లి గ్రామానికి చెందిన దూసరి సురేష్ కి 57000, గడ్డమిది యాదయ్య గారికి 21500, ధరణికొట కమలమ్మ గారికి, 60000, చిన్నపాక భానుప్రకాష్ 53000, రూపాయల అఓ రిలీఫ్ ఫండ్ చెక్కల ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కనకుంట్ల బాబు రావ్ ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆర్థిక బరోసా ఈస్తున్నదుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు భువనగిరి ఏమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో, గ్రామ శాఖ అధ్యక్షులు, ముక్కిడి బాలయ్య, మాజీ ఎంపీటీసీ లు చంద్రకళ వీర స్వామి గౌడ్, గోద భాగ్య లక్ష్మి మల్లేష్ , జిట్టా కృష్ణ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనకుంట్ల కొండల్, వార్డ్ మెంబెర్స్, హేమంత్ రెడ్డి, కీర్తన సురేష్, సందెల మహేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి లబ్ధిదారుల కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదరీ,శంకరయ్య, గడ్డం జంగయ్య, , నల్లగొండ ప్రభాకర్, కనకుంట్ల వెంకటేష్, ఆకారం గణేష్, నర్సిరెడ్డి, కూతాడి వెంకటేష్, తీరం దాస్ శ్రీను, గాదె లక్ష్మణ్ యువజన కాంగ్రెస్ నాయకులు కనకుంట్ల సురేష్, గుంతకల సురేష్, భువనగిరి పాండు, వనకల్లా భరత్, తదితరులు పాల్గొన్నారు.







## ఈర్ల నరసింహ కుటుంబానికి అండగా ఉంటాం దిడ్డికాడి భగత్

**భువనగిరి, జనవరి 11(జనంసాక్షి)**
భువనగిరి పట్టణం లోని స్థానిక హనుమన్ వాడకు చెందిన ఈర్ల నరసింహ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న సందర్భంగా వారికి పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ దిడ్డికాడి భగత్ నరసింహ ఆరోగ్య పరిస్థితిలపై డాక్టర్ తో తెలుసుకొని డాక్టర్ తో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తో మాట్లాడించి మెరుగైన వైద్య సేవలు చేసే విధంగా చొరవ చూపించారు. నరసింహ కుటుంబానికి నిత్యవసర వస్తువులు కూడా ఇప్పించారు ధైర్యంగా ఉండాలని నర్సింహకు నరసింహ కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు బి ఆర్ఎస్ అధ్యక్షుడు నరాల రమేష్ మరియు టిఆర్ఎస్ జిల్లా నాయకులు కుంద్రి రాము తదితరులు పాల్గొన్నారు.



## వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయం

**చౌటుప్పల్ జనవరి 11(జనంసాక్షి)**
స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఒబ్బన్న 219 వ జయంతి చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ.. స్వాతంత్య పోరాటంలో వడ్డే ఓబన్న చూపిన పరాక్రమం, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. యువత ఓబన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశసేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కోర్పూరి సైదులు, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు బోదాస్ నరసింహ నాయకులు బోదాస్ వెంకటేష్, దొడ్డి శ్రీశైలం, మల్లేష్, బండమీది యాదగిరి, శ్రీను, శ్రీకాంత్, ఎల్లయ్య, సైదులు, సందీప్, మహేష్, మల్లేష్, రాకేష్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## బహుమతుల ప్రధానం

**కనగల్లు, జనవరి 11(జనంసాక్షి)**
మండలంలోని దోరేపల్లి గ్రామపంచాయతీ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు, ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు పోటీపడి రంగురంగుల ముగ్గులను వేసి తమ ప్రతిభను కనబరుచుకున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఎంపీడీవో వేద రక్షిత ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ బక్క ఎల్లమ్మ ఎంపీడీవో పేద రక్షితన్ శాల్వాతో సన్మానించి మెమోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్క రాజశేఖర్, రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడా పోటీలను యువత సద్వినియోగ పర్చుకోవాలి



**కనగల్లు, జనవరి 11 (జనంసాక్షి)**
గ్రామాలలో నిర్వహించే క్రీడ పోటీలలో యువత చురుకుగా పాల్గొని ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి.

## శ్రీ శ్లోకలో సందడిగా సంక్రాంతి ఉత్సవాలు

**హాలియా, జనవరి 11 జనంసాక్షి:**
నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన హాలియాలోని శ్రీ శ్లోక పాఠశాలలో సంక్రాంతి ఉత్సవాలు ఆనందకర వాతావరణంలో నిర్వహించారు.




పాఠశాల యాజమాన్యం, ఛైర్మన్ కుకడాల ఆంజనేయుల ఆహ్వానంతో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.కె. ఫౌండేషన్ ఛైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి నగదు బహుమతులను అనిల్ కుమార్, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భోగి మంట వెలిగించి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి పంచుకున్నారు.



హాలియా స్వయం భూ శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధిలో ధనుర్మాత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కూడారై మహోత్సవం ... అష్టాక్షరి సహిత సుదర్శన శ్రీలక్ష్మీనరసింహ హోమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.
**జనంసాక్షి హాలియా**

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్..

# రూ. 6,29,500/- విలువైన చెక్కుల పంపిణీ

**చండూరు జనవరి 11 ( జనంసాక్షి)**
నిరుపేదలకు, అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవనిలా.. మారిందని చండూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆది వారం రోజు చండూరు గెస్ట్ హౌస్ వద్ద లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 20 మంది లబ్దిదారులకు గాను రూ. 6,29,500 (ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల) విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు గుంటి వెంకటేశం (రూ. 60,000 ఁ రూ. 10,500 – రెండు చెక్కులు) సాయం రాములు (రూ. 12,500) పేర్ల గురుస్వామి (రూ. 18,000) పందుల రామకృష్ణ (రూ. 29,000) పగిలి చంద్రయ్య (రూ. 37,000) దొమ్మటి శివాని (రూ. 15,500) మద్దోజు యశోద (రూ. 28,000) దోమల వరలక్ష్మి (రూ. 19,000) సంగేపు



ముత్తయ్య (రూ. 29,500) మొగుదాల్లా మల్లమ్మ (రూ.55,000) మోగుదాల్ల భవాని గౌడ్ (రూ. 37,000) చీదెళ్ల ఆంజనేయులు (రూ. 48,000) ఇడుకోజు విజయలక్ష్మి (రూ.20,000) పనస శివరామకృష్ణ (రూ. 23,000) ఈడ చిన్న నరసింహ (రూ. 30,000) సామ సైదిరెడ్డి (రూ. 17,500, రూ. 60,000 ఁ రూ. 20,000 – మూడు చెక్కులు) చెలిమెళ్ళ మల్లయ్య (రూ. 60,000) ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఇరిగి వెంకటేశం, బొమ్మగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

# సేవా సంకల్పంతో ముందడుగు




భద్రాచలం జనవరి 11 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సేవే లక్ష్యంగా, సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం భద్రాచలం పట్టణంలో ఘనంగా ఏర్పాటైంది. పట్టణం లో కమ్మసేవ సమితి సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులకు అమృతపల్లి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శిగా భూక్యా రంజిత్ నాయక్, ట్రెజరర్ గా గునిట్టముక్కల భరత్ కుమార్ఎంపికయ్యారు. వీరితో పాటు పలువురు నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాడిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల,జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాస రావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కమల రాజశేఖర్,సెక్రటరీ మోర్తాల సిద్దారెడ్డి హాజరై నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు.లయన్స్ క్లబ్ సభ్యులు అదుసుమిల్లి జగదీశ్, రామలింగేశ్వరరావు, భీమవరపు వెంకటరెడ్డి, బాలనర్సు రెడ్డి, తిప్పన సిద్దులు, చావా లక్ష్మీనారాయణ, పరిమి సోమేశ్వర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**- లయన్స్ క్లబ్ మానవీయత..**

కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ మానవీయతను చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో కాలు తుంటి విరిగిన సొల్లేటి స్టాలిన్ వైద్య చికిత్స నిమిత్తం లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ సంయుక్తంగా రూ.20,000- ఆర్థిక సహాయం లయన్ పెద్దల సమక్షంలో అందజేశారు. అలాగే సారపాకకు చెందిన చిన్నారి మంటల్లో పడి గాయపడిన ఘటన నేపథ్యంలో క్లబ్ సభ్యులు జిందా సిఫారసు మేరకు ఆ చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం తల్లిదండ్రులకు రూ.20,000 ఆర్థిక సహాయం లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామను జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్‌గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

## సిఐ ఎల్ రవీందర్ కి వీడ్కోలు సభలో ఘన సన్మానం



గుండాల,జనవరి11(జనంసాక్షి); గుండాల మండలంలో సుమారు రెండున్నర సంవత్సరాలు గుండాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తించి అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొంది బదిలీపై గార్ల, బయ్యారం సీఐ గా వెళుతున్న సీఐ లోడిగ రవీందర్ సేవలు ఎనలేనివని గుండాల మండల ప్రజలు అన్నారు. ఆదివారం గుండాల ప్రెస్ క్లబ్, గ్రామస్తుల ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న సిఐ లోడిగ రవీందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ తన సర్వీసులో గుండాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు,అలాగే ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో గుండాల మండలంలో లా అండ్ ఆర్డర్ ప్రశాంతంగా సాగడానికి సహకారం అందించిన ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి ఇంత ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ప్రముఖ వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, తిరుకోళ్లూరి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాసారపు తిరుపతి, కోడూరి శ్యామ్, సోలం సతీష్, రేసు ఎల్లయ్య, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణ, మాచర్ల రంజిత్, మాచర్ల వంశీ,కోడూరి పాపాచారి, తవిడిశెట్టి నాగరాజు, యాసారపు యాకయ్య, మహమ్మద్ యాకూబ్, మార్త రామకృష్ణ, గడ్డం నారాయణ, భాస్కరాచారి, దడిగల శ్రీను, గడ్డం వీరన్న, మానాల శ్రావణ్, గౌరిశెట్టి శరత్, మానాల ఉపేందర్, వాగబోయిన రమేష్, షాహిద్, కుమార్, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భువనగిరి, జనవరి 11(జనంసాక్షి) యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉన్నత కళాశాల 1992- 95 బ్యాచ్ పూర విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము ఆదివారం ఘనంగా జరిగింది. 30 ఏళ్ల అనంతరం కలుసుకున్న మిత్రులు కళాశాలలో గత జ్ఞాపకాలను, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆత్మీయంగా ఒకరినొకరును పలకరించు కున్నారు. కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న మిత్రులను ఆదు కోవాలని నిర్ణయించారు. పూర్వ రాజనీతి శాస్త్ర లెక్చరర్ చాగంటి బుచ్చయ్య గురువుగారిని పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలిమినేటి జహంగీర్ ,మైపాల్ రెడ్డి, ఆకుల సుధాకర్, కరుణాకర్ రెడ్డి,వెంకట్ స్వామి, చిలువేరు రమేష్ ,వెంకట్ రెడ్డి,మల్లేష్ ,సునీల్ ,విద్యాసాగర్రెడ్డి, బాలాజీ,ఇందిరా, విజయలక్ష్మి, ప్రపూర్ణ , మాధవి, రాణి ,అప్సర్, సుకన్య, రేణుక, మాధవి, రమ లు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతాయి

### ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులే : సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యండి జహంగీర్



భువనగిరి రూరల్, జనవరి 11(జనంసాక్షి) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ అన్నారు. ప్రజల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది మార్క్సిస్టులేనని వారు తెలియజేశారు. భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం (పిక్నిక్) శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచమంతా శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతూ ఉంటే మన దేశంలో మాత్రం మూఢాచారాలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విమర్శించారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సోషలిస్టు దేశాల్లో ఎర్ర జెండా పాలనలో ఆకలి, దారిద్ర్యం, దోపిడి, అణిచివేత లేకుండా ప్రజలందరికీ విద్యా, ఉద్యోగం ఉపాధి అందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి పాలనలో మాత్రం కులాల, మతాల పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. విద్యా, వైద్యం సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిపోయాయని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చేయాలన్నా, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి తగిన నిధులు కేటాయించాలని జహంగీర్ సూచించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి, చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్, కొండమడుగు నాగమణి, సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు బొల్లెపల్లి కుమార్, గునుగుంట్ల కల్పన, ఏదునూరి ప్రేమలత, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, బొల్లపల్లి లీల, గ్రామ నాయకులు ఎండి జహంగీర్, కడారి కృష్ణ, స్వామి, మల్లేష్, కిషన్, పాండు, బాల మల్లేష్, బాలరాజు, కళ్యాణి, జ్యోతి, హేమలత, కావ్య, ప్రీతి, నజీమా తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవర్చుకోవాలి

### ఘనంగా జీనియస్ పాఠశాల వార్షికోత్సవం ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ




భువనగిరి, జనవరి 11(జనంసాక్షి) మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సును పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ అన్నారు. స్థానిక జీనియస్ పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవర్చుకొని చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు విద్యార్థులు తమ వంతు బాధ్యతగా సమాజ మరియు దేశ సేవ కార్య క్రమాల్లో కూడా పాలు పంచుకోవాలని పిలుపు నిచ్చారు కార్యక్రమానికి ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్స్ తోట శ్రీధర్ కంటం నాగేందర్ ఎ మణిపాల్ రెడ్డి ఎస్ రాజిరెడ్డి ఎన్ సత్య నారాయణ డైరెక్టర్లతోకలిసి జ్యోతి ప్రజ్వల చేసి అనంతరం ప్రార్థన గీతం ఆలపించారు కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ముఖ్య అతిథులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అదే విధంగా కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్లుగా సాఫ్ట్వేర్ రంగంలో మరియు వివిధ రంగాలలో రాణిస్తున్న వారికి పాఠశాల యాజమాన్యం జ్ఞాపికలు అంద జేసి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, జి రవి మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

